## పిచ్చి టూరిస్టు

టూరిస్టుగా ఘోర అపజయాన్ని పొందిన వ్యక్తిగా శాన్‌ఫ్రాన్సిస్కోకి చెందిన నికొలస్ స్కొట్టీరికార్డయ్యాడు.

1977లో అమెరికా నుండి ఇటలీలో వున్న బంధువులని చూసేందుకు విమానంలో బయలు దేరాడు ఈయన.




దారిలో కెనెడీ ఎయిర్‌పోర్ట్‌లో ఓ గంట ఆగింది విమానం. ఇటలీ వచ్చేశాననుకుని న్యూయార్క్‌లో విమానం దిగేశాడు నికొలస్. తానున్నది రోమ్ అనే అనుకున్నాడు. దారిలో ఎక్కడో చిక్కుకుపోయినందు వల్ల తన బంధువులు తనని కలుసుకోవడానికి రాలేదనుకున్న అతడు రోమ్‌లోని బంధువుల అడ్రస్‌ని న్యూయార్క్‌లో వెతకసాగాడు. పన్నెండు గంటలపాటు ఇలా వెతికి ఓ పోలీసు ద్వారా తానున్నది రోమ్ కాదని తెలుసుకున్నాడు. అది న్యూయార్క్‌ని వప్పుజెప్పినా ముందు చాలాసేపు వినలేదు.

అతన్ని ఎయిర్‌పోర్ట్‌కి తీసుకొచ్చారు.

కారు దిగిన నికొలస్ చిరునవ్వు నవ్వి 'నా బంధువుల ఉత్తరాల్ని బట్టి రోమ్‌లోనే ఇంతవేగంగా కారు నడుపుతారని తెలుసుకున్నాను. కాబట్టి ఇది రోమ్ నగరమే' అన్నాడు.

పోలీసులు హెల్మెట్లు తీసి జుట్టు పీక్కున్నారు.

— కిశోర్. జె

మినీకథ

# "మీరే చెప్పండి"

యు. చిట్టిబాబు




"అమ్మా" అని కేక వినిపించింది.

లోన వంటపనిలో ఉన్నానేమో పట్టించుకోలేదు. "అమ్మా" బయటకొస్తారా ఒక్కసారి అంటూ మళ్ళీ వినిపించింది.

స్వతహాగా నాకు బీదవాళ్ళన్నా, కష్టాల్లో ఉన్నవారన్నా కొంచెం బాధనిపిస్తుంది. అప్పుడప్పుడు ఇంతకుముందు ఎవరో ఒకరు ఇలాంటి వాళ్ళు రావడం వలన మళ్ళీ అలాంటి వారే ఎవరో వచ్చి ఉంటారనుకుని చూద్దామని బయటకు వచ్చి చూసాను. ఒకరిద్దరు కాదు! చిన్న మూకలా ఉన్నారు. ఎవరో వరదబాధితులు గాని అయ్యుంటారని అనుకున్నాను. ఎందుకంటే ఈ మధ్య వరదలొచ్చి చాలామంది నష్టపోయారని రేడియోలో విన్నాను పేపర్‌న్యూస్ చూసాను.

"పాపం సర్వం కోల్పోయినట్టు ఉన్నారు. ఏమైనా ఇద్దాం అని ఇంట్లోకి వెళ్ళి చూసిన బట్టలన్నీ ఒక్కొక్కటిగా తీసి చూస్తున్నాను. మావారి బట్టల్లో ఏమైనా పాతవి కొద్దికొద్దిగా చిరిగిన షర్టులుగాని, ఫేంట్లుగాని ఏమైనా ఉన్నాయేమో అని. అన్నీ ఒకటికి రెండుసార్లు చూసి రెండుషర్ట్సు, ఒక ఫేంటు, నాదొక పాతచీర వాళ్ళకిద్దామని ప్రక్క నుంచి తక్కినవి చూసిన బట్టలు బీరువాలో పెట్టేశాను. ప్రక్కన పెట్టినవి తీసి పట్టుకెళుతుంటే గుర్తొచ్చింది. గాజుల షాపుకెళదామని మా శ్రీవార్ని అడిగిన పాతిక రూపాయలు హేండ్ బ్యాగ్‌లో ఉన్నాయని. మళ్ళీ వెనక్కొచ్చి హేండ్ బ్యాగ్‌లో ఉంచిన డబ్బుల్లో పదిహేను రూపాయలు తీసి పదిరూపాయలు మళ్ళీ అందులోనే పెట్టేశాను. ఎందుకంటే ప్రక్కింటి పిన్నిగారు సినిమాకి వెళదామన్నారు. పదిహేను రూపాయలు, బట్టలు ఇచ్చేసి పంపిచ్చేద్దామని బయటకొచ్చాను.

నా చేతిలో బట్టలు, డబ్బులు చూసి "అహ నా దేశంలో ఇంతటి దాతలు ఉండడము నాకు గర్వకారణముగా ఉందమ్మా" అంటూ సినిమా డైలాగుల్లా చెపుతున్నాడు వాళ్ళలో ముందుగా ఉన్న లావు పాటాయన.

"ఇదేం పిచ్చి ఇచ్చినవి అందుకోకుండా సర్వం నాదన్నట్టు వెర్రి ప్రేలాపనలు ఫీలు అవుతున్నాడు అని నాకు వినుగనిపించింది. అవతలి వంట ముగించి సినిమాకెళ్ళాలి. అసలే టైము అయిపోతుంది. కొంత సేపు డైలాగులు చెప్పి అప్పుడసలు విషయము చెప్పాడు ఆ లావుపాటాయన."

"తల్లీ మీ ఓట్లను నాకే వేసి ఎన్నికల్లో గెలిపించి ఈ దేశానికి సేవచేసే భాగ్యం నాకు కల్పించండి" అంటూ అప్పుడే ప్రవేశించింది మరొక వర్గం మూక.

"అమ్మా మీ ఓటును మాకే వేయండి. దుర్మార్గులకి నీపి కిరాతకుల్లాంటి వారిని గద్దెక్కించ కండి" అంటూ ప్రసంగం ప్రారంభించారు.

"ఒరే చావగొట్టండిరా మనల్ని దుర్మార్గులు, కిరాతకులు అంటున్నారు ఎదవనాయాళ్ళు" అంటూ ఒకరిమీద ఒకరు తలపడి కొట్టుకుంటున్నారు.

అప్పటికి తేరుకున్న వీళ్ళు నాయకులా పశువులా అనుకుంటూ లోపలివైపు గడియపెట్టి, వెనకవైపు నుండి తాళం వేసి పెరట్లోంచి బయటపడి పిన్నిగార్ని తీసుకుని బయలుదేరి రోడ్డెక్కేసాక నేను నాయకుల్ని చూసి వరదబాధితులనుకున్నది వాళ్ళిలా కొట్టుకున్నది పిన్నిగారితో చెప్పి నవ్వుకుంటున్నాము.

ఆ రోడ్డు ప్రక్కగా పడున్న ఎండిపోయిన విస్తరాకులను అయిదారావులు కలిసి వింపాదిగా నుంగవేస్తున్నాయి. ఆ దృశ్యం చూసిన నాకు నాయకుల్ని వాటితో పోల్చడం సాధ్యం కాలేదు. వాళ్ళని ఏమనాలో మీరే చెప్పండి?